# డర్టీ డెవిల్స్

మధుబాబు



MVS PUBLICATIONS

# డర్టీ డెవిల్స్

(షాడో ఎడ్వెంచర్)

రచన

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# డర్టీ డెవిల్స్

"మిస్టర్ షాడో, ఇంతవరకూ ఎవరికీ చిక్కకుండా తప్పించుకు తిరిగావ్. వెంటాడిన వారిని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించావ్. ఈ రోజుతో నీ ఆట కట్టింది. ఈ క్షణంతో నీ ఆయువు చెల్లిపోయింది. యువార్ గోయింగ్ టు డై మై డియర్ షాడో....."

కనుచివరలనుంచి మాటలు వినవచ్చిన దిశకు చూశాడు షాడో. ప్రక్కసీటులో కూర్చుని వున్నాడొక ఆజానుబాహుడు. అతని కోటుజేబులో నుండి ఆకలిగా షాడో వైపు చూస్తున్నది 35 కాలిబర్ పిస్టల్ ఒకటి.

షాడో తనవైపు చూడడం గమనించాడా వ్యక్తి, హుందాగా, గర్వంగా నవ్వాడు.

చూపును మరల్చుకున్నాడు షాడో. ఎదుటి సీటులో ఇద్దరు యువకులు కూర్చుని వున్నారు. వెనక్కి చూడటం లేదు వారిద్దరూ కాని.... వారి దుస్తుల చాటునుంచి రెండు రివాల్వర్లు షాడోకేసి గురిపెట్టబడివున్నాయి. వెనక్కి చూశాడు షాడో, వెనుక సీటులో యిద్దరు మధ్య వయస్కులు వున్నారు. వారి చేతుల్లో గుండ్రంగా చుట్టిన వార్తాపత్రికలున్నాయి. ఆ చుట్టలలో యిమిడి వున్న రివాల్వర్లు షాడో వైపే చూస్తూ వున్నాయి.

"చూశావ్‌గా మై డియర్ షాడో..... మా చక్ర బంధం నుంచి నువ్వు ప్రాణాలతో బయటపడలేవు. విమానం సిక్కిం ఎయిర్‌పోర్టులో దిగిన మరుక్షణం నీ ఆత్మ అంతరిక్షం లోకి లేస్తుంది. నీ పని అయిపోయింది.... యువార్ ఫినిష్డ్ మిస్టర్ షాడో....."

షాడోను గమనిస్తున్న ఆ ఆజానుబాహుడు మరోసారి మెల్లగా అన్నాడు.

నిర్వికారంగా సీటుకు తల ఆనించి కూర్చున్నాడు షాడో. పనామా పాకెట్ తీసి సిగరెట్‌ని వెలిగించుకున్నాడు.

ఎక్కడో పొరపాటు జరిగింది. తను సిక్కిం బయలుదేరుతున్నట్లు కిల్లర్స్ గాంగ్‌కి తెలిసింది.... చేతికి అందిన అవకాశాన్ని జార విడుచుకోదు కిల్లర్స్ గాంగ్...... తన కిల్లర్స్‌ని వుసిగొల్పింది. ఉచ్చు ముడి షాడో మెడ చుట్టూ బిగిసుకోబోతున్నది.

సిక్కిం.... భారతదేశంలో విలీనమైన క్షణం నుంచీ, అక్కడ విద్రోహకర చర్యలను ప్రారంభించింది కిల్లర్స్ గాంగ్. అందుకు మద్దతును యిస్తోంది చైనా ప్రభుత్వం. సిక్కిం ప్రజలకు ఏదో అన్యాయం జరిగిందని ప్రచారం చేసి.... వారిని ఎగద్రోసి కల్లోలాలను సృష్టిస్తోంది.

ఆ కల్లోలాలను అణచాలంటే.... వాటి వెనుక వున్న చేతులను తెగనరకటమే మంచి మార్గం. అంతకంటే వేరు దారి లేదు.

అందుకే సి.ఐ.బి చేతుల్లో ఆ కార్యభారాన్ని వదిలి.... చేతులు దులుపుకున్నారు అందరూ. ఆ విషయం.... బైటకు పొక్కింది.... ఎలా అనేది అప్రస్తుతం.

కిల్లర్స్ గాంగ్ షాడోను అనుసరించింది..... మాటు వేసి చుట్టు ముట్టింది, మట్టుపెట్టడానికి సిద్ధంగా వున్నది.

"లేడీస్ అండ్ జంటిల్మన్. ఇంకో పది నిముషాలలో కాంటాక్ ఎయిర్‌పోర్టులో దిగుతాం సిద్ధంగా వుండండి" పైలట్ కాబిన్‌కు పోయే దారి ముందు అమర్చిన స్పీకర్ మృదువుగా ఎనౌన్స్ చేసింది.

ఆలోచనలలో నుండి బయటపడి.... సేఫ్టీ బెల్టును నడుము చుట్టూ బిగించుకున్నాడు షాడో.

విమానం కాంటాక్ ఎయిర్‌పోర్టు మీద ఒక రౌండు కొట్టి ఏటవాలుగా రన్ వే మీదికి దిగటం ప్రారంభించింది.

షాడో చుట్టూ కూర్చున్న వారిలో టెన్షన్ ఎక్కువైంది. తమ తమ ఆయుధాలను బిగించి పట్టుకుని....రెడీగా కూర్చున్నారు.

మడిచిపెట్టి పట్టుకున్న వాచి స్ప్రింగులా వున్నాడు షాడో.... అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. విమానం నేలకు దిగగానే, ప్రయాణికులు లేచి నిలబడిన మరుక్షణం తన మీద విరుచుకుపడతారు వారు.

లగేజి కంపార్టుమెంటులో నుంచి యువతలకు వచ్చి పైలట్ కాబిన్ వైపు వెళుతున్న ది ఎయిర్ హోస్టెస్...... విమానం ఆగగానే ముందుకుపోయి తలుపు తెరిచి ప్రయాణీకులకు వీడ్కో లు యిస్తుంది.

విమానం నేలను తాకింది. టైర్లు కీచుమని రొద చేశాయి.... వేగంగా రెండు వందల గజాల దూరం పరుగెత్తి.... మెల్లిగా ఎయిర్‌పోర్టు బిల్డింగుల ముందు ఆగబోతున్న ది.

ఎయిర్ హోస్టెస్ తన ప్రక్కకు రాగానే "మిస్!" అన్నా డు షాడో.

"వాట్ సర్?" అంటూ షాడో వంక చూసిందామె.

"మిస్.... నాకేమిటో అవుతున్న ది.... నా గుండె ఆగిపోతున్న ట్లు అనిపిస్తోంది...." బాధగా ముఖం పెట్టి హీనస్వరంతో అన్నా డు షాడో.

చటుక్కున షాడో చేయి పట్టుకొని ప్రక్కన కూర్చున్న దామె. భుజంమీద చెయ్యి వేసి "డోన్ట్ వర్రీ సర్.... మరేం భయం లేదు.... మనం సురక్షితంగా కాంటాక్ చేరుకున్నా ం. విమానం ఆగగానే డాక్టర్ని పిలిపించి మీకు మంచి ట్రీట్‌మెంట్ యిప్పిస్తాం..... భయపడకండి..... ధైర్యంగా వుండండి." అని ధైర్యం చెప్ప సాగింది.

విమానం ఆగబోతున్న ది. కిల్లర్స్ గాంగ్ మనుష్యులు సీట్లలోనుంచి లేచే ప్రయత్నా లు చేస్తున్నా రు. విమానం క్రిందికి దిగేముందు నడుములకు కట్టుకున్న సేఫ్టీ బెల్టులను వూడతీసుకుంటున్నా రు.

"అమ్మా.. అబ్బా!" అంటూ ఎయిర్ హోస్టెస్ భుజం మీద తల ఆనించి బాధతో మెలికలు తిరిగిపోసాగాడు షాడో.

ఆ కదలికల్లోనే.... అతని ఎడమ చేయి.....నడుముకు వున్న సేఫ్టీ బెల్టును తొలగించి వేసింది.

విమానం ఆగింది.

"జెస్ట్ ఎ మినిట్ సార్.... క్షణంలో వచ్చేస్తాను...." అంటూ లేవబోయింది ఎయిర్ హోస్టెస్.

ఆమెకన్నా ముందు మెరుపులా లేచాడు షాడో. ఆమెను సీటులోకి నెట్టి మలుపు దగ్గిరకు పరుగు తీశాడు.

"పారిపోతున్నాడు.....పట్టుకోండి..... చంపండి...." అని అరుస్తూ హడావుడిగా సీట్లలోనుంచి లేచాడు కిల్లర్స్ గాంగ్ వస్తాదులు.

అప్పుడే పైలట్..... డోర్‌ని బిగించి వున్న ఆటోమెటిక్ లాక్‌ని రిలీజ్ చేశాడు. షాడో హేండిల్ మీద చేయి వేయగానే తలుపు తెరుచుకున్నది.

స్టెయిర్ కేస్ ఇంకా తగిలించలేదు. దిగాలంటే పదిహేను అడుగులు క్రిందికి దూకాలి.

వెనకాముందూ చూడకుండా కిందికి దూకేశాడు షాడో.

అదే సమయంలో ఒక వస్తాదు తలుపు దగ్గరికి వచ్చాడు. అతని చేతిలోని రివాల్వరు.... పొగలు కక్కింది. దాని బుల్లెట్ షాడో భుజాన్ని రాచుకుంటూ పోయింది.

ఆగలేదు షాడో.... విమానాశ్రయపు అధికారులు... అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. అసలు విషయం వారికి అర్థం కాకముందే రన్‌వే మీది నుంచి విజిటర్స్ గాలరీలోకి వచ్చాడు.

విమానంలో కలకలం చెలరేగింది. ఎయిర్ హోస్టెస్ అరిచిన అరుపులకు ప్రయాణీకులలో చలనం వచ్చి వారు కూడా అరవటం ప్రారంభించారు.

షాడో వచ్చిన మార్గాన్నే అనుసరించారు కిల్లర్స్ గాంగ్ వస్తాదులు. విమానంలోనుంచి క్రిందికి దూకి వేగంగా షాడోని వెన్నంటారు.

రివాల్వర్ బుల్లెట్స్ షాడో చుట్టూ కందిరీగలలా ఎగరటం ప్రారంభించాయి. విమానాశ్రయంలో గందరగోళం స్టార్టు అయ్యింది.

సెక్యూరిటీ అధికారులు అటూ, ఇటూ పరుగులు తీయటం ప్రారంభించారు. వారు తనను రక్షించలేరని షాడోకు తెలుసు. కిల్లర్సు గాంగ్ మనుషులకు తాము పట్టుబడతామన్న భయం లేదు. వారి ధ్యేయం ఒక్కటే. షాడోని చంపాలి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1039**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**